క్లుప్తంగా

రథయాత్ర ప్రారంభం



భూపాలపల్లి రూరల్: రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని దళిత్ శక్తి పోగ్రాం (డీఎస్పీ) సంఘం జిల్లా కన్వీనర్ రవీందర్ అన్నారు. దళిత్ శక్తి పోగ్రాం ఆధ్వర్యంలో రాజ్యాంగం మొదటి పేజీ పీఠికను ప్రజలకు తెలియజేసే విధంగా గురువారం రథయాత్రను ఏర్పాటు చేయగా జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్ హాజరై ప్రారంభించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని, పీఠికలోని సారాంశాన్ని ప్రజలకు తెలియజేయాలని అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాగా, రథయాత్ర ద్వారా రాజ్యాంగంలని సారాంశాన్ని పట్టణంలో వాడవాడలా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొమ్మటి రవీందర్, రాజ్‌కుమార్, కండెరవి, నాగరాజు, హరీష్, లక్ష్మణ్, శ్యాం జితేందర్ పాల్గొన్నారు.

పట్టణ కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్: కాకతీయ నాయీ బ్రహ్మణ సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్కగిరి భిక్షపతి తెలిపారు. జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ప్రకటించి నియమాక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా పందిళ్ల రమేశ్, ఉపాధ్యక్షులుగా జంపాల తిరుపతి, చెన్న సంపత్, ప్రధాన కార్యదర్శిగా పూదరి గోవర్ధన్, కోశాధికారిగా తంగళ్ళపల్లి జ్ఞానేందర్, సహాయ కార్యదర్శులుగా శ్రీరస్తు రాజయ్య, ముత్యాల రవికుమార్, విజయ్, గౌరవ అధ్యక్షుడిగా మురహరి శంకర్‌లతో పాటు తదితర సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం 19వ వార్డు కౌన్సిలర్ కురిమిల్ల రజిత-శ్రీనివాస్‌లను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మంతెన భూమయ్య, కమిటీ సభ్యులు మురహరి లక్ష్మణ్ ఉన్నారు.

పరామర్శ



భూపాలపల్లి రూరల్: వరంగల్ ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావుకు కాలుకు గాయాల కాగా, ఐనవోలు మండల కేంద్రంలో స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో రవీందర్‌రావును భూపాలపల్లి పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ గురువారం కలిసి పరామర్శించారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

ములుగు రూరల్: నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరమని మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రాజహుస్సేన్ అన్నారు. మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన రియాజుద్దీన్ కుటుంబానికి రూ.20 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య అమర్‌సింగ్, లియాకత్ అలి, అజార్, మోహన్‌రావు, సదర్‌లాల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వెంకటాపురం(కె): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని సీఐ శివప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాఫెడ్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వెంకటాపురం జట్టుకు రూ.30,116 నగదు, షీల్డును, రన్నర్‌గా నిలిచిన కొంగాల జట్టుకు రూ.20,116 నగదు షీల్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సెన్, ఎంపీటీసీ గార్లపాటి రవి, గ్రామస్తులు వేముల ప్రభాకర్, గుర్రం పుల్లారావు ఉన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

ములుగు రూరల్: విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్‌సింగ్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్‌స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం విజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన దేవ్‌సింగ్‌ను అభినందించారు.

రెపరెపలాడిన త్రివర్ణపతాకం

జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో వాడవాడలా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, విద్యాసంస్థలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో, కుల సంఘాలు నాయకులు వేడుకలను నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన సమరయోధులను స్మరించుకుంటు దేశసార్వభౌమత్వాన్ని చాటుకున్నారు.

సాక్షి నెట్‌వర్క్

భూపాలపల్లి అర్బన్: జెండా ఎగురవేస్తున్న గ్రంథాలయ జిల్లా చైర్మన్ రమేశ్



మహాముత్తారం: తహసీల్దార్ కార్యాలయంలో..



మహదేవపూర్‌లో..



రేగొండ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..





మొగుళ్లపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు



గణపురం: కేటీపీపీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీఈ సిద్దయ్య



కాళేశ్వరం పంచాయతీలో..



టేకుమట్ల ఉన్నత పాఠశాలలో..



కాళేశ్వరంలో..



టేకుమట్ల తహసీల్దార్ కార్యాలయంలో..



కాళేశ్వరం: హరిత హోటల్‌లో..



చిట్యాల: ఎంపీడీఓ కార్యాలయంలో..



కాటారం: మండల పరిషత్ కార్యాలయంలో..



భూపాలపల్లి అర్బన్: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న మునిసిపాలిటీ అధికారులు, సిబ్బంది



భూపాలపల్లి అర్బన్: బీఎంఎస్ కార్యాలయంలో..



మహాముత్తారం: పీఏసీఎస్ కార్యాలయంలో..



రేగొండ మండలంలోని బీజేపీ ఆధ్వర్యంలో..



తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో..



మహాముత్తారం: పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న ఎస్సై రమేశ్



మొగుళ్లపల్లి: పోలీస్ స్టేషన్‌లో..



కాటారం: ఆదర్శ పాఠశాలలో..



మొగుళ్లపల్లిలో..



మొగుళ్లపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



మొగుళ్లపల్లి: ఎల్లారెడ్డిపల్లిలో..

రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

భూపాలపల్లి రూరల్: రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌దే అధికారం అని టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. దేశంలోని జోడో యాత్రకు కొనసాగింపుగా నియోజకవర్గంలో హాత్ సేహాత్ జోడోయాత్రను గురువారం పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఆజంనగర్ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యనారాయణరావు మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర దేశంలో రాజకీయాల్లో పెద్ద మార్పు తీసుకువస్తుందన్నారు. నియోజకవర్గంలో 60 రోజులపాటు యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

ఆజంనగర్, నాగారం, రాజీవ్‌నగర్, గొల్లబుద్ధారం, చికెన్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో జాతీయ జెండాలతో పాటు, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐయిత ప్రకాశ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర టు తెలంగాణ



లక్ష్మీబ్యారేజీ మీదుగా కూలీలతో తరలివస్తున్న వాహనాలు

- వందల సంఖ్యలో పనులకు వస్తున్న కూలీలు

కాళేశ్వరం: మహారాష్ట్ర నుంచి నిత్యం తెలంగాణలోని జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకు లక్ష్మీ బ్యారేజీ మీదుగా వందల సంఖ్యలో కూలీలు తరలివస్తున్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకాలో కూలి పని దొరకకపోవడంతో వారంత రోజువారి కూలికి వస్తున్నారు. అంకీస, ఆసరెల్లి, రంగదామ్‌పేట, చింతరేవుల, బాలముత్యంపల్లి, గెర్రెపల్లి, సోమునూర్ తదితర గ్రామాల నుంచి ఉదయం 9 గంటలకు చేరుకొని సాయంత్రం 4 గంటల వరకు మిర్చి, పత్తి ఏరడం, యాసంగి వరినాట్లు వేయడం చేస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ.250-300 వరకు కూలి ఇవ్వడంతో వాహనాల్లో జిల్లాలోని మహదేవపూర్, పలిమెల మండలాల్లోని అంబట్‌పల్లి, సూరారం, బెగులూర్, పంకెన గ్రామాలకు వస్తున్నారు. మహారాష్ట్ర వైపున ఎలాంటి పంటలు ప్రస్తుతం లేక పోవడంతో కూలి పనులకు వస్తున్నట్లు కూలీలు పేర్కొంటున్నారు.

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి శ్రీ ఆనందధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంతపంచమి పర్వదినాన ఆలయం ప్రతిష్ఠాపించిన రోజు కావడంతో ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు గందూరి భానుప్రసాద్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు ప్రకాశ్‌గుప్త, పెండ్యాల రంజిత్‌కుమార్, బీరెల్లి అంజయ్య, ముష్కమల్ల సత్యం పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమంలో రాజీలేదు



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జీఎం



ముఖ్య అతిథులతో ఉత్తమ అవార్డులు పొందిన కార్మికులు, అధికారులు

భూపాలపల్లి అర్బన్: సింగరేణి కార్మికులకు యాజమాన్యం సంక్షేమ కార్యక్రమాల విషయంలో వెనక్కితగ్గడం లేదని ఏరియా సింగరేణి జనరల్ బళ్లారి శ్రీనివాసరావు తెలిపారు. 74 గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిలీనియం క్వాటర్స్ కాలనీలోని క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సింగరేణి ఎస్‌అండ్‌పీ సిబ్బంది, విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించి ఉత్తమ కార్మికులకు అవార్డులను అందజేసి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే సింగరేణి సంస్థ ఏర్పడినట్లు తెలిపారు. నాటి నుంచి దిన దినం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత సింగరేణి ఉత్పత్తిలక్ష్యాన్ని 50 మిలియన్ టన్నుల నుంచి 60 మిలియన్ టన్నులకు పెంచడం జరిగిందన్నారు. భూపాలపల్లి ఏరియా రూ. 515కోట్ల నష్టంతో నడుస్తుందని ప్రతి నెల అనేక కారణాలతో ఉత్పత్తిలో వెనుకడినట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా మహిళలు, యువతి, యువకులకు వృత్తిశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. వివిధ పాఠశాలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు బళ్లారి మాధవి, అధికారులు రామలింగం, వెంకటరామిరెడ్డి, ఎన్వీరావు, తుకారాం, కార్మిక సంఘాల నాయకులు సమ్మిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు కంప్యూటర్ బహూకరణ

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి(బీ) గ్రామానికి చెందిన లావణ్య ఆస్పత్రి అధినేత డాక్టర్ ఏకు నవీన్ అతడి తండ్రి మల్లేషం జ్ఞాపకార్థం గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్‌ను తల్లి బొందమ్మ చేతుల మీదుగా గురువారం అందజేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతున్న డాక్టర్ నవీన్‌ను ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేశ్, సురేష్, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ ఓదేలు, విద్యార్థులు పాల్గొన్నారు.



కంప్యూటర్‌ను అందజేస్తున్న బొందమ్మ

చిడెంవారివీధిలో రక్తదాన శిబిరం

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని చిడెంవారివీధిలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎస్సై అశోక్, పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు గురువారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 20 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రేష్ఠ, సర్పంచ్ చిడెం యామిలి, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, సభ్యులు సాయి తేజామధు, పూజారి ప్రదీప్, వంశీకృష్ణ, అన్వర్, రాము తదితరులు ఉన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు